క్లుప్తంగా

గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఆమనగల్లు: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండే హరిప్రసాద్ ఆరోపించారు. వైఫల్యాలకు నిరసనగా.. పట్టణంలో ఈ నెల 8న బైక్ ర్యాలీ నిర్వహిస్తున్ననట్లు తెలిపారు. ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, నాయకులు నర్సింహ్మా, వెంకటయ్య, శీనివాస్, కౌన్సిలర్ లక్ష్మణ్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత

కడ్తాల్: పేదింటి ఆడబిడ్డ వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించింది. మండల పరిధి మద్దెలకుంటతండాకు చెందిన నిరుపేద కాట్రవత్ దేవి, దాస్య దంపతుల కూతురు శోభ వివాహం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నవ వధువుకు రూ.21 వేలు, పట్టు చీరను బహూకరించారు. మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్ రూ.11 వేలు కానుకగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోపాల్, మాజీ సర్పంచ్ కస్నానాయక్, నాయకులు బాలకృష్ణ, పవన్‌కుమార్, మల్లేశ్, టిక్‌లాల్, రమేశ్, సాయి, తిరుపతి, వినోద్, జగన్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



నూతన సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న సమితి నాయకులు

తలకొండపల్లి: ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సమితి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమితి మండల అధ్యక్షుడిగా తుడుం శ్రీను, అధికార ప్రతినిధిగా యాదయ్య, ఉపాధ్యక్షుడిగా సంజీవ, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, కార్యదర్శిగా శరత్ చంద్ర, కోశాధికారిగా గణేశ్, ప్రచార కార్యదర్శిగా నరసింహ, కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, గౌరవ సలహాదారుడిగా తూర్పు శ్రీనును నియమించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధికార ప్రతినిధి జ్యోతయ్య, రమేష్, కృష్ణ, యాదయ్య, శ్రీకాంత్, కుమార్, విజయ్, రాజు, శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో 216 పోలింగ్ స్టేషన్లు

మంచాల: స్థానిక ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మండల పరిధిలో 216 పోలింగ్ స్టేషన్లను గుర్తించామని ఎంపీడీఓ బాల శంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధి 23 గ్రామాల్లో 216 వార్డులు ఉన్నాయని చెప్పారు. ప్రతి వార్డుకు ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మండలంలో 40,609 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 20,609 మంది పురుషులు, 19,999 మంది స్త్రీలు, ఇతరులు ఒకరు ఉన్నారని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వివరాలను గ్రామాల వారీగా ఈ నెల 7న విడుదల చేస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు ఉంటే 12వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. అనంతరం రాజకీయ నాయకులకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, 13వ తేదీ నుంచి మార్పులు చేర్పులు చేసి, 17న తుది జాబితాను విడుదల చేస్తామని వివరించారు.

క్రమబద్ధీకరించాలి

తలకొండపల్లి: సమగ్ర శిక్షా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని వెల్లడించారు. అనంతరం ఎంఈఓ చాంప్ల నాయక్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. స్పెసల్ ఆఫీసర్ రేణుక, సీఆర్పీలు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు రుణం ఇవ్వాలి

తుర్కయంజాల్: అర్హులైన రైతులందరికీ సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని సహకార ధర్మపీఠం వ్యవస్థాపక ధర్మకర్త సాంబారపు భూమయ్య కోరారు. శుక్రవారం ఆయన తుర్కయంజాల్ రైతు సేవాసహకార సంఘంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.1.50 లక్షల రుణం తీసుకున్న రైతుల పాసుబుక్‌లను బ్యాంకుల్లో పెట్టుకోరాదని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్కో, క్రిప్కోలను ప్రైవేటు పరం చేసిందని, దీనిని రద్దు చేయాలని కోరుతూ గతంలో ప్రధాని మోదీకి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. దీనికి అన్ని సహకార సంఘాలు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు.



ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు



ఆమనగల్లులో..

నవ సమాజ దార్శనికుడు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవ సమాజ దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వక్తలు పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం, ఆమగనగల్లు తదితర ప్రాంతాల్లో రాజకీయ నాయకులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని తెలిపారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపర్చడంలో బాబా సాహెబ్ కనబర్చిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు.

-సాక్షి, నెటవర్క్



కడ్తాల్‌లో.. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



యాచారం: కొత్తపల్లిలో..



కడ్తాల్‌లో.. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ తదితరులు



తలకొండపల్లిలో..

అతివల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

- సకాలంలో రుణాలు చెల్లిస్తే మరింత మేలు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి
- డ్వాక్రా సంఘాలకు రూ.9 కోట్ల చెక్కు అందజేత

తలకొండపల్లి: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎస్‌హెచ్‌జీ డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.9 కోట్ల 50 లక్షల 50 వేలను మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతా, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా బ్యాంకులకు చెల్లిస్తే.. మరింత ప్రోత్సాహంతో బ్యాంక్‌లు మరిన్ని రుణాలు అందజేస్తాయని స్పష్టంచేశారు. డబ్బును పొదుపు చేయాలని, వృథాగా ఖర్చు చేయరాదని సూచించారు.

ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ.. ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను మంజూరు చేశారని పేర్కొన్నారు. అందులో భాగంగానే కల్వకుర్తి మండలం ఖానాపూర్‌లో 25 ఎకరాల్లో, రూ.125 కోట్లతో నిర్మించనున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, ఏడో గ్యారంటీ పథకంగా నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించి, ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేస్తామని చెప్పారు. నియోజవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టంచేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాసురెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు అజీం, అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, నరేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నర్సింహ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మల్లమ్మ, ఏపీఎం శ్రీదేవి, ఎంపీడీఓ శ్రీకాంత్, వివిధ మండలాల బ్యాంక్ మేనేజర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

సీఎం కప్ టోర్నీని వినియోగించుకోండి

ఎంపీడీఓలు సుజాత, శ్రీకాంత్

కడ్తాల్: క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న చీఫ్ మినిస్టర్ కప్-2024 పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుజాత సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ సత్యనారాయణ, పీఈటీలతో ఆమె మాట్లాడారు. 7,8న గ్రామీణ స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: 32 గ్రామ పంచాయతీలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ఎంఈఓ చాంప్ల నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 7, 8వ తేదీ రెండు రోజుల పాటు, ఖోఖో, కబడ్డీ, అండర్ 18 విభాగంలో వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో ఎంపికైన జట్లు తలకొండపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో 10 నుంచి 13వ తేదీ వరకు జరిగే మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



కడ్తాల్: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

మౌలిక వసతుల కల్పనకు నిధులు

తుర్కయంజాల్: మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పురపాలక సంఘం పరిధి 1,8, 13,15,17,19 వార్డుల్లో రూ.2 కోట్ల 64 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కమిషనర్ అమరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

హామీలు మరిచి కక్ష సాధింపా?



కడ్తాల్: పోలీసుల అదుపులో దశరథ్‌నాయక్



యాచారంలో..

- అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు
- ప్రభుత్వం.. పాలనపై దృష్టిసారించాలి
- బీఆర్ఎస్ నేతలు

కడ్తాల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ మండిపడ్డారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిల అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా.. పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపునిచ్చిన మేరకు శుక్రవారం బీఆర్ఎస్ చలో ట్యాంకుబండ్‌కు వెళ్తున్న దశరతతో పాటు పలువురు నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలీసుల చేత ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. అధికారం చేపట్టిన 11 నెలల్లోనే తనను 11 సార్లు అరెస్ట్ చేశారని, ప్రజా సమస్యలపై గళం విప్పడం తప్పా అని దశరత్ ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలనపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాజీ సభ్యుడు ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు గోపాల్, సేవ్యా, మహేశ్, నర్సింహ, పాండు, మహేశ్‌గౌడ్, అంజి, శ్రీను, కృష్ణ, నాగార్జున, సురేశ్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.



ఇబ్రహీంపట్నంలో..

యాచారంలో..

యాచారం: పార్టీ పిలుపు మేరకు చలో ట్యాంకుబండ్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో యాదయ్య, ఖాజా తదితరులు ఉన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

యాచారం: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డికి.. శుక్రవారం పట్నంలోని ఆయన నివాసంలో యాచారం మండలానికి చెందిన బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

హామీలు విస్మరించిన ప్రభుత్వం

- సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి
- ఎంఈఓ, ఎంపీడీఓలకు సమ్మె నోటీస్ అందజేసిన ఉద్యోగులు

కడ్తాల్: అధికారంలోకి వచ్చిన అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది గడిచినా తమను పట్టించుకోవడం లేదని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. 18 ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా 19,325 మందికి పైగా విద్యాభివృద్ధికి పాటు పడుతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని, తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు మినిమం టైమ్‌స్కేల్(ఎంటీఎస్) ప్రకటించడంతో పాటు ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలని, పీటీఐలకు రూ.12 వేతనం ఇవ్వాలని స్పష్టంచేశారు. హామీలను అమలు చేసే వరకు 6,7,9 తేదీలలో నిరసన దీక్షలు చేపడుతామని, డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా, హక్కుల సాధనకై నిరవధిక సమ్మెకు దిగుతామని వెల్లడించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీరాములు, మల్లేశ్, రవి, రమేశ్, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ఎంఈఓ సత్యనారాయణకు సమ్మె నోటీసు అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

క్రమబద్ధీకరించండి

మాడ్గుల: సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆరోపించారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నామని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు తిరుపతయ్య, లక్ష్మయ్య, యాదమ్మ, మధు, జలేందర్, సుగుణ, స్వాతి, సరిత పాల్గొన్నారు.

స్పందించకపోతే 10 నుంచి సమ్మె

యాచారం: సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సుదీర్ఘ కాలంగా విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్నామని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తమను ప్రభుత్వం గుర్తించాలని, లేని పక్షంలో ఈ నెల 10వ తేదీ నుంచి నిరసన దీక్షలు చేపడతామన్నారు.



ఎంపీడీఓ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన క్యామరా జేశ్, మండల అధ్యక్షుడు బోసురవి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్ బాబా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పురు షోత్తంలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్, నాయకులు శ్రీకాంత్, రమేశ్, ఒగ్గు మహేశ్ తదితరులు ఉన్నారు.

పశు సంరక్షణకు జాగ్రత్తలు తప్పనిసరి

కడ్తాల్: పశువులు వ్యాధుల బారిన పడకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి భానునాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధి బోయిన్‌గుట్టతండాలో పశుగణాభివృద్ధి సంస్థ- పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు సంతానోత్పత్తి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 12 ఆవులకు సాధారణ చికిత్స, 24 ఆవులకు గైనకాలజీ, 6 ఆవులకు రిపీట్ బ్రీడర్, 2 ఆవులకు కృత్రిమ గర్భాధారణ, 16 ఆవులకు ప్రెగ్నెన్సీ డయాగ్నోసిస్ చికిత్సలు నిర్వహించారు. 22 దూడలకు నట్టల మందులు వేశారు. అనంతరం రైతులకు మందులు పంపిణీ చేశారు.

సీపీఎం మున్సిపల్ కార్యదర్శిగా ఎల్లేష్

ఇబ్రహీంపట్నం: సీపీఎం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శిగా చింతపట్ల ఎల్లేష్ రెండోసారి ఎన్నికయ్యారు. సభ్యులుగా వీరేశం, యాదగిరి, పురుషోత్తం, ముసలయ్య, శంకర్, స్వప్న, షాపివున్నిసా, భిక్షపతిని నియమించినట్లు పార్టీ నేతలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పెంటయ్య, యూనియన్ నేతలు

కడ్తాల్: ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట బంద్ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15వేలు ఇవ్వాలని కోరారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఓలా, ఊబర్ ద్వారా కొనసాగుతున్న టూ వీలర్‌ను నిషేధించాలని పేర్కొన్నారు. ఆటోలకు థర్డ్ పార్టీ బీమా ప్రభుత్వమే చెల్లించాలని, ప్రమాద బీమాను పది వేలకు పెంచి, సాధారణ మరణానికి వర్తింపజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాలను రద్దు చేయాలని, ఆటోలకు, క్యాబ్‌లకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు పాండు, భాను తదితరులు ఉన్నారు.

వర్గీకరణకు సమష్టి పోరాటం

మంచాల: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు, ఉప కులాలు సమష్టిగా పోరాడాలని ఎమ్మార్పీఎస్ జేఏసీ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణతోనే రాజ్యాంగబద్ధంగా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమితి జేఏసీ కమిటీ అధ్యక్షుడిగా పల్నాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అరుణ్ కుమార్, గ్రామ అధ్యక్షుడిగా ప్రశాంత్, ఉపాధ్యాక్షుడిగా గాలయ్య, గౌరవ అధ్యక్షులుగా జంగయ్య, రవిందర్‌లను నియమించారు. కార్యక్రమంలో సమితి నాయకులు రాములు, శంకర్, కిరణ్, నాగరాజు, శ్రీను, ఆనంద్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సమితి నాయకులు

జీవాల పెంపకందారులకు రూ.2 లక్షలు ఇవ్వాలి

తలకొండపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకల పెంపకం దారులకు రూ.2 లక్షల నగదు బదిలీ చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పెంటయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీటీ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పెంటయ్య మాట్లాడుతూ.. గొర్ల కాపరుల సమస్యలపై ఈ నెల 12న చలో హైదరాబాద్ చేపట్టనున్నామని పేర్కొన్నారు. పశు వైద్యశాలలో ఎలాంటి మందులు అందుబాటులో లేవని, జీవాలకు వ్యాధి నిరోధక మందులు సకాలంలో ఇవ్వాలని కోరారు. ఉచితంగా నట్టల నివారణ మందులు తాపించాలన్నారు. 50 ఏళ్ల దాటిన కాపరులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్లకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ఎల్ఎం పథకంలో గొల్లకుర్మ యువతకు 50 శాతం రిజర్వేషన్‌తో గొర్ల ఫారం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు. జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య తదితరులు ఉన్నారు.